### ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం:24

# దేవుని ఎన్నిక

## (ELECTION)

యోహాను 15:16, "మీరు నన్ను ఏర్పరచుకొనలేదు, మీరు నా పేరట తండ్రిని ఏమి అడుగుదురో అది ఆయన మీకనుగ్రహించునట్లు మీరు వెళ్ళి ఫలించుటకును, మీ ఫలము నిలిచియుండుటకును నేను మిమ్మును ఏర్పరచుకొని నియమించితిని".

ఓ, దేవుడు మీ హృదయములకు దానిని అందించునని నా నమ్మకము. నీవు దానిలోనికి నిన్ను నీవు ఏమియు తర్ఫీదు చేసుకొనలేవు, నీవు దానిలోనికి ఏమియు నిన్ను నీవు చదువుకొనలేవు. అది ఎన్నికద్వారా, దేవుడు నీకొరకు చేచినదైయున్నది. "కాగా పొందగోరువాని వలననైనను, ప్రయాస పడువాని వలననైనను కాదుగాని, కరుణించు దేవుని వలననే ఆగును", (రోమా 9:14-16). దానినే దేవుని ప్రవక్తమనకు చెప్పుచున్నాడు.

విశ్వాసమునుబట్టి, కృపను కాబట్టి, దేవుని బట్టి, దేవునికి కావలసినది ఏదో కలుసుకొనుట ద్వారా, దానిగూర్చి కనీసము నీవు ఏమియు చేయకముందే దేవుడు నిన్ను పిలిచి నీ జీవితమును మార్చియున్నాడు.

ఎందుచేత, అక్కడ నీలో ఏమియులేదు, ఒక పాపిగానే నీవు ఆరంభించియున్నావు (రోమా 3:9-12). మారుటకు అక్కడ ఏమియులేదు. కాబట్టి దేవుడు తన కృపద్వారా, నిన్ను ఎరిగియున్నవాడై, తన సేవకు మరియు తన పెండ్లి విందుకు నిన్ను పిలిచియున్నాడు. (ఎసెఫీ 2:8-9). మీరు చూడండి, నీవు దానిగూర్చి ఏమియు చేయలేవు. అదంతా కలిపి దేవునికృపయైయున్నది. దేవుడు కృపద్వారా దానిని చేసియున్నాడు. "నామాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు (నటించే విశ్వాసముకాదు), నన్ను పంపినవాని యందు విశ్వాసముంచువాడు (వర్తమాన కాలము, %ూతీవంవత్ ుఎఅంవ%) నిత్య జీవము కలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణము లోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా (యోహాను 5:24) ఆమెన్.

దానిచుట్టూ ఎలా మనము చేరగలము? అక్కడ ఎంతో నటించే విశ్వాసము, ఏవో ఉ ద్రేకములు, అలాటి భిన్నమైనవన్నీ కొనసాగుచున్నవి. కాని నీ హృదయములో నీవు దానిని నమ్మియున్నావు. అప్పుడు నీకు ఏదో జరిగియున్నది. దేవుడు దానిని చేసియున్నాడు. మరియు దేవుడు మాత్రమే దానిని చేయగలదు. కాబట్టి దేవుడు తన

ఎన్నిక ద్వారా, నీవు దానిని నమ్మునట్లు నీ హృదయములో యుంచియున్నాడు. ప్రారంభములో అది అక్కడ లేదు, మరియు నీవు దానిని అక్కడ వుంచుకొనే మార్గము కూడాలేదు. దేవుడు దానిని అక్కడ ఉంచియున్నాడు, మరియు నీవు ఆపిలుపునకు జవాబిచ్చియున్నావు.

దీనిని వినండి. ఎన్నిక ముందు జ్ఞానమునకు తిరిగి చూస్తుంది, మరియు ముందు నిర్ణయము దాని గమ్యమునకు చూస్తుంది. దానిని మర్చి పోవద్దు. ఎన్నిక ఇక్కడకు తిరిగి చూస్తుంది, అది ఇక్కడ యున్నది, "నేను ఒక గురువు గింజనై యున్నాను. నేను పాపములో పుట్టియున్నాను, అతిక్రమములో రూపుదిద్దబడియున్నాను. అబద్ధములాడుతూ ఈలోకములోనికి వచ్చాను. పాపుల మధ్య జన్మించియున్నాను (యెషయ 64:5). నాతల్లి నాతండ్రి మరియు నా కుటుంబికులందరూ పాపులైయున్నారు. నేను ఒక గురుగు గింజనై యున్నాను. కాని అకస్మాత్తుగా నేను ఒక గోధుమ గింజగా మారియున్నాను. అది ఎలా జరిగియున్నది? అది, ఏమైయున్నది? ఎన్నిక. దేవుడు, జగత్తు పునాదికి ముందే ఆగురుగు గింజను ఒక గోధుమ గింజగా మారునట్లు ఎన్నుకొనియున్నాడు. ఇప్పుడు నేను ఒక గోధుమ గింజనైయున్నానని నాకు తెలుసు, కారణము నేను రక్షించబడియునన్నాను. నేను దానిని ఆయను ముందుగా నిర్ణయించియున్నాడు. తనయొక్క ముందు జ్ఞానము ద్వారా నేను ఆయనను ప్రేమించుదునని ఆయన ఎరిగి యున్నాడు, అట్లు తనసొంత కుమారు ద్వారా నాకు ప్రాయచిత్తమును సిద్ధపర్చియున్నాడు, ఆవిధముగా ఆయనయందు నేను ఒక గురుగుగింజ నుండి ఒక గోధుమగింజగా మారియున్నాను. "ఇప్పుడు, నేను ఎక్కడయున్నాను?" నేను రక్షించబడియున్నాను. నేను దేవునికృపలో నడుచుచున్నాను. "ముందు నిర్ణయము దేనిని చూస్తుంది?" గమ్యమునకు, "ఆయన నన్ను ఎక్కడకు తీసుకొనివెళతాడు, మరియు నేను ఎక్కడకు వెళ్ళుచున్నాను?" అదే నిన్ను పట్టుకొన్నది.

ఇప్పుడు, మీరు దానిని గమినించాలి. అది క్రైస్తవ్యము యొక్క సంఘముయొక్క ప్రారంభమైయున్నది. మరియు దీనిని మీరు గమనించండి: అది అబ్రహాము ఒక మంచివ్యక్తియైయున్నందున కాదు., దానికి కారణము అబ్రహామును దేవుడు ఎన్నుకొని ప్రత్యేకపరుచుటయే (ఆది 12:1-8). అది అబ్రహాము దేవుని ఎన్నుకొనుట కాదు., అది దేవుడు అబ్రహామును ఎన్నుకొనుటయైయున్నది. మీరు దానిని చూడగలరా? ఇప్పుడు గమనించండి. అప్పుడు యుండియున్నట్లుగానే ఇప్పుడును యున్నది. అది నీవు దేవునిని ఎన్నుకొనుటగాడు. అది దేవుడు నిన్ను ఎన్నుకొనుటయైయున్నది.

ఇప్పుడు, ఇది చాలా శక్తివంతముగా ఉండవచ్చును, అయితే మీరు దానిని గమనించాలని కోరుచున్నాను. ఎన్నిక కాబడిన వెంటనే, అది ప్రతిదానినుండి వేరుచేస్తుంది. ఆయన పిలిచిన వెంటనే ఆయన ఎన్నిక చేయును, పిలుచును, ఆయన

పిలిచినపుడు, నీమీద వ్రేలాడుచున్న ప్రతిదాని నుండి ఆయన నిన్ను వేరుచేయును. అది ఒక సంఘశాఖ కాదని అది ఋజువు చేస్తుంది. అది ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు కలిసిరాదు. ప్రతివ్యక్తి అలా ఉండాలని ఆయన కోరుచున్నాడు. అది ప్రతివ్యక్తితో ఒక వ్యక్తిగతమైన వ్యవహారమైయున్నది.

నా తల్లి అక్కడ రక్షించబడినదని కాదు, నేను రక్షించబడియున్నానని కాదు. దానికి కారణము దేవుడు క్రీస్తులో నన్ను ఎన్నుకొనియున్నందున (2 తిమోతి 1:9–10), మీరు దాని చూడాలని నేను కోరుచున్నాను. నిన్ను నీవు ఎన్నుకొనుట కాదు, నీ ఎన్నిక కాదు, నీవు ఎంతో ప్రార్ధన చేసినావని కాదు, నీవు ఒక క్రొత్త పేజీని త్రిప్పినావనికాదు. నీవు దానితో చేయునది ఏమియులేదు. దేవా...ఓ, మై, సత్యము ఏమైయున్నదని నీవు చూచుటకు వచ్చినపుడు. నీవంటావు, “నేను ప్రభువు వైపు తిరుగలేదని మీ భావమా? కాదండి. ప్రభువు వైపు తిరుగుటకు నీకు ఏదారియులేదు. నీ స్వభావమంతయూ, నీ పూర్తి వ్యక్తిత్వము దేవునికి వ్యతిరేఖముగా యున్నది (రోమా 3:21–24). దేవుడు నిన్ను పిలిచియున్నాడు (అ,కా 2:39), అది ఎల్లప్పుడూ ఆరీతిగానే యుండియున్నది.

ఏదెను తోటలో మానవుడు పాపముచేసినపుడు, మొదటిగా, ఒక పాపి యొక్క స్వభావమును చూడండి., దాగుకొన్నాడు. కాని ఆదాము దేవునిని పిలిచియుండవలసినది.. కాని ఆదాము దాగియున్నాడు, మరియు దేవుడు ఆదామును పిలిచిచున్నాడు. (ఆది 3:8– 10), మీరు దానిని చూశారా? అది ఒక పాపి యొక్క స్వభావము, దాగుకోవటం, పారిపోవటం, దేనివెనకో దాగుకోవటం. కాని దేవుడు పిలుస్తున్నాడు.... ఓ, మై, కృప, ఆశ్చర్యకరమైనకృప, దేవుడు పిలుచుచున్నాడు.

ఇప్పుడు గమనించండి, నీవంటావు, “ఓ, అది ఆదాము మరియు హవ్వ, అది ఎల్లప్పుడు బైబిలుగుండా అదే రీతిగా యున్నది. యేసు అన్నాడు, “నాతండ్రి ఆకర్షించితేనే కాని ఎవడును నా యొద్దకు రాడు (యోహాను 6:44). అది నిజమేనా? ఇప్పుడు, అది వాక్యమైయున్నది. మరియు ఆ రీతిగానే అది మనకు కావలసి యున్నది (వాక్యము) అప్పుడు నీవు ఎక్కడ నిలబడి యున్నావో తెలుసుకొంటావు.

ఆరాత్రి ఇక్కడ యున్న వారిలో ఎంతమంది క్రైస్తవులున్నారు. తాము క్రైస్తవులమైయున్నామని ఎరిగినవారు, నీవు క్రైస్తవుడవైయున్నావని నీలో ఏదో చెప్పుచున్నది? మంచిది. మీరు చూడండి? ఎందుకని? ఈప్రపంచములోనే నీవు అది సంతోషకరమైన వ్యక్తివి. నీవు దానిని తప్పక నమ్మాలి. మై, అది చాలా సులువైనది, దాని నిమిత్తము దేవుని వాక్యమును తీసుకొనుము,

ఇప్పుడు, నీవు ఒక క్రైస్వపుడవు కాకమునుపు, దేవుడు నిన్ను పిలిచియున్నాడు. నీవు దేవుని పిలువలేదు, దేవుడు నిన్ను పిలిచాడు. దేవుడు అబ్రహామును పిలిచాడు, ఆయన మనందరకు తండ్రియై యున్నాడు (విశ్వాసమునకు). ఇప్పుడు గమనించండి.

ఆయన అన్నాడు. "అబ్రహామా!"

ఇప్పుడు, అది ఎన్నికయైయున్నది. ఆ ఎన్నిక మీదికి మీరు వెళ్ళాలని నేను కోరుచున్నాను. గట్టిగా కారణము అది సత్యమైయున్నది. ఇప్పుడు నీవు ఏకకాలమందు సంభవించు సంఘటనలవల్ల క్రైస్తవుడవు కాలేదు. ఎందుచేతనంటే నీవు ఈ లోకములోనికి వచ్చుటకు ముందే నీవు క్రైస్తవుడవవైయున్నావు (ఎఫెసీ 1:3-6). ఏదెను తోటనుండి, జగత్తు పునాది వేయబడక ముందు నుండి, నీవు పుట్టకమునుపే నిన్ను ఒక క్రైస్తవుడుగా దేవుడు నిర్ధారించియున్నాడు. యేసు, నీవంటావు, "సోదరుడా, అది నిజమేనా ?" సత్యమైయున్నది, నీవు ఎన్నడూ ఏమియు ఎరుగక మునుపే, దేవుడు...

ఇప్పుడు, ఈవాక్యమును (ముందు నిర్ణయము) నేను ఉపయోగించినపుడు, నీవు నన్ను అపార్ధముచేసికొనవద్దు... దానిని ఎలా చేయాలో నేను ఎరిగిన వాక్యము అదియే... అది దేవుడు ఎరిగిన, ముందు జ్ఞానమైనది. ఆయన చెప్పలేదు... అందరూ రక్షణ పొందవలెనని ఆయన చనిపోయియున్నాడు (1తిమోతి 2:4). ఆయన చేశాడు కానీ, తన సొంత జ్ఞానము ద్వారా, ఎవరు రక్షించబడతారో, ఎవరు రక్షింపబడరో ఎరిగియుండెను. చూశారా? అదే ఆయన ఎరిగియున్నాడు., నీకు అది తెలియదు, కాబట్టి భయముతోను, వణుకుతోను మనసొంత రక్షణను మనము కొనసాగించుకొనవలెను (ఫిలిప్పీ 2:12-13). ఇపుడు, అన్ని యుగములలో దేవుడు తన వాక్యమును ఉంచియున్నాడు. తన ముందు జ్ఞానము సంఘములలో, తనప్రజలలలో, ఆదినుండియూ కొన్ని నిర్ణీతకార్యములు చేసిన దానికి కారణమైనది. తరువాత ఆయుగమునకు సువార్త భోధించబడినపుడు ఒక నిర్ణీతమైన ప్రజలకు మాత్రమే ఆ సువార్త బయలు పర్చబడినది. మిగిలినవారు దానిని చూడలేకపోయిరి. చూశారా? తండ్రీ, నీవు జ్ఞానులకును వివేకులను ఈసంగతులను మరుగుచేసి పసిబాలురకు బయలుపరిచినావని నిన్ను స్తుతించుచున్నాను (మత్తయి 11:25-27). అదే ముందు నిర్ణయము. ఆయన దానిని చేయుట ద్వారా కాదు, "నేను నిన్ను ఎన్నుకొన్నాను, నేను నిన్ను ఎన్నుకోలేదు," అని నీవంటావు. "ఆయన తన ముందు జ్ఞానము ద్వారా నీవు ఏమిచేయనైయున్నావా ఎరిగియున్నాడు.

ఇక్కడ ఏమి జరిగియున్నదో గమనించండి, "దేవుడు ఎవరిని ముందు ఎరిగెనో, వారిని పిలిచెను, ఎవరినిపిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను, ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో, వారిని మహిమ పరిచెను (రోమా 8:28-30). నీ ప్రయాణము పూర్తియై పోయినది. నీవు నీ భాగమును బయటకు జీవించుచున్నావు. దేవుడు నీకు చేసిన కార్యము ఆయన కృపయే. దానిని మెచ్చుకుంటూ నీవు చేయునవే క్రియలు.,

ఇక్కడ గమనించండి, నీవు ఒక బయట వ్యక్తియై యున్నావు. ఆబయట శరీరమును సంధించే 5 జ్ఞానేంద్రియాలు నీవు కలిగియున్నావు. దేవుడు నీకిచ్చిన పంచేంద్రియములు ఆయనను తాకుటకు కాదు, నీ భూసంబంధమైన ఇంటిని తాకుటకు, అవే చూచుట.

రుచి చూచుట, స్పర్శ, వాసన, వినుట.

తరువాత దానిలోపల నీకు ఒక మనస్సుయున్నది, దానికి ద్వారములున్నవి. అవి మనస్సాక్షి, మరియు ప్రేమ (భావోద్రేకములు), ఊహా, జ్ఞాపకశక్తి మరియు తర్కము. ఆ ఐదు ద్వారములతో నీవు ఆత్మలోకమును తాకుతాను. అది నీ ఆత్మతో,

నీ భౌతికమైనది భౌతికమైనదానిని తాకుతుంది. నీ ఆత్మసంబంధమైనది. ఆత్మసంబంధమైనదానిని తాకుతుంది. కాని దానిలోపల నీకు ఒక ఆత్మయున్నది. ఆ ఆత్మ దేవుని నుండి వచ్చిన జన్యువైయున్నది.

ఒక మనిషి దేవుని వాక్యము ద్వారా తిరిగి జన్మించినపుడు(1 పేతురు 1:23) నిత్య జీవమునకు ముందుగా నిర్ణయించబడినపుడు, ఎన్నికైనవాడుగా పిలువబడినపుడు, అది దేవుని వాక్యముపై వాక్యము, వాక్యముపై వాక్యమైయున్నది. సంఘశాఖా సిద్ధాంతము మరియు దానిపై వాక్యము కాదు, మరలా దానిపై సిద్ధాంతము కాదు, అది పనిచేయదు. దానిలో నీవు పులిసిన పిండిని కలిగియుండలేవు. ఒకే ఒక నిత్య జీవమున్నది, అదే యేసుక్రీస్తు వాక్యమైయున్నాడు.

ఒక వధువున్నది, ఆమె ఎన్నుకొనబడియున్నది. మరియు ఎన్నిక ప్రకారము అతడు పిలువబడతాడు. గమనించండి, ఇది సంఘమును సంపూర్ణముగా మాధిరులుగా చూపుతుంది. వారు ఎన్నుకొనబడిన విశ్వాసులు, మిగిలినవారు నమ్మలేరు. దానిని నిజముగా నీవు చెప్పగలవు. ఒక మనిషికి మీరు సత్యము చెప్పండి, మరియు అది వాక్యము ద్వారా ఋజువు చేయబడి ప్రత్యక్షపర్చబడనియ్యండి, “నేను దానిని నమ్మను అంటాడు”.

మీరు కేవలము... దానితో ఎంత మాత్రము మీరు వెర్రివాడు కావద్దు. మీరు వెర్రివారు. కావద్దు అని యేసు చెప్పాడు. అది చేయుట పందులముందు ముత్యములను వేయుటయే “చూశారా? “వారిని విడిచి పెట్టండి”, లేని యెడల అవి యొకవేళ వాటిని కాళ్ళతా త్రొక్కి మీ మీదపడి మిమ్మును చీల్చివేయును. (మత్తయి 7:6). వారు నిన్ను ఎగతాళి చేస్తారు. గ్రుడ్డివారు గ్రుడ్డివారికి త్రోవచూపినట్లైతే, మీరు వారి మధ్యనుండి తొలగి పొండి (మత్తయి 15:13-14).

వారిలో కొందరి యొద్దకు నేను వెళ్ళాను, “మొదటిరోజు నీవు అక్కడ యున్నావు: వారు నిన్ను సమీపిస్తారు: మనసంఘములో చేరారు” అంటారు. నీవు దానిని చేయని యెడల, నీకు స్వాగతము లేదు. “చూశారా, చూశారా? అది ఒక బలవంతపు పని, అది నీ మీద ఒత్తిడి చేయబడినది. అది గందరగోళమైయున్నది, కాని క్రీస్తులో, నీవు ఎన్నిక ద్వారా లోనికి వస్తావు, బలవంతముగా కాదు., నీ హృదయము నిన్ను లోనికి లాగుతుంది.”

దేవుడు ఎన్నిక ద్వారా పిలుస్తాడు. నీవు వారిలో ఒక్కడివైయున్నందుకు నీవు

సంతోషించవా? ఈ రాత్రి మీ హృదయమును ఏదో లాగుచున్నదని ఎరిగిన వారైన మీరు ఈరాత్రి ఇక్కడయున్న ప్రజలు కారా? “నాకు పరిశుద్ధాత్మ కావాలి”. ప్రభువా, నీవు నాహృదయములోనికి రావాలి?” అలా ఎందుకు మీరు ఆరాటపడుచున్నారంటే, జగత్తు పునాదికి మునుపే దేవుడు నీపేరును గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో వ్రాసియున్నాడు. (ప్రకటన 13:8). దానిని ఆయన చెప్పాడు. “మొదట నా తండ్రి ఆకర్షించితేనే తప్ప ఎవడును నా యొద్దకు రాడు, అని యేసు చెప్పాడు. మరియు నా యొద్దకు వచ్చువారందరికి నేను నిత్యజీవమును ఇచ్చుచున్నాను. నిత్యజీవమనగా ఏమిటి? పరిశుద్ధాత్మ, అదే నిత్యజీవము. అనిత్యజీవము అను మాటకు గ్రీకు భాషలో అర్థము చూడండి, అది “జో” అని చెప్పబడినది, “జో” అనగా పరిశుద్ధాత్మ. “తండ్రి నాకు అనుగ్రహించిన వారందరూ నాయొద్దకు వత్తురు, మరియు నాయొద్దకు వచ్చువారందరికి నేను పరిశుద్ధాత్మను ఇస్తాను, మరియు అంత్య దినమున వానిని లేపుతాను, (యోహాను 6:37–40), నేను దానిని చేస్తాను. లేదని, కాదని, “అయితే” అని, మరియు అని దానిగూర్చి ఆయన చెప్పలేదు. నేను దానిని చేస్తాను, అన్నాడు. నాయొద్దకు వచ్చు వారందరికీ.. నేను వారికి నిత్యజీవమునిస్తాను. అతనికి నిత్య జీవమున్నది గనుక, అతడు లేపబడవలసియున్నది. అతడు రావలసియున్నది. అతడు చనిపోలేదు. దేవుడు ఎలా చనిపోలేదో అతడును చనిపోలేదు.

ఈరాత్రి పరిశుద్ధాత్మ కొరకు నీవు ఎంత నిశ్చయముగా నీవు దాహము గొనుచున్నావో, అది నీలో ఏదో లాగుచున్నది, నీ జీవితములోకి ఆదేవుని ఉద్దేశ్యమే నెరవేర్చబడవలసియున్నది.

ఇప్పుడు ఆయన సొంత మహిమగల శరీరము వలె నీవు జీవించుటకు, నీకు ఒక శరీరమును సిద్ధపర్చుటకు ఆయన ఎంత సమర్థుడైయున్నాడో ఆలోచించండి. మనము జీవించగోరినట్లైతే...మనలో ఏదో జీవించుటకు పిలుచుచున్నది. సరియైన దానిని మనము చేయాలని మనలో ఏదో పిలుచుచున్నది. అప్పుడు దేవుడు వేదికమీద లేక బలపీఠము మీద సంపూర్ణమైన సత్యమును ప్రకటించుటకు ఎవరినో పిలుస్తాడు. ఎందుకని? చూశారా? అది నీకు చూపుతుంది. అప్పుడు నీవు దేవుని నిజమైన బిడ్డవైతే, “ప్రభువా, దీనిని నానుండి తీసివేయుము”, అని నీవు మొఱ్ఱపెట్టటం మొదలు పెడతావు. ఎందుకని? నీవు వెళ్ళబోయే పరలోక గృహమునకు అది నీకు అవసరమైయున్నది, అక్కడ ఆయన నీకు సిద్ధపర్చబోవు స్థలము (యోహాను 4:1–3). నీవు క్రీస్తు యొక్క నిజమైన వాక్యవధువై యుండవలసియున్నది. దీనిమీద అనేకమైన ప్రశ్నలున్నవి. సరే, వధువు... ఇది అవునా? సంఘము మరియు..” చూశారా? వారు ఏమైయున్నారో నీవు విడదీయలేవు. వధువు దేవునిచేత ఎన్నుకొనబడినదైయున్నది. సంఘము దానిగుండా... వారిని గూర్చే అది చెప్పబడినది: ఇచ్ఛయించువానిని రానిమ్ము,”. (ప్రకటన 22:17). కాని వధువు దేవుని యొక్క ఎన్నికైయున్నది.

తల్లి అక్కడ రక్షించబడినదని కాదు, నేను రక్షించబడియున్నానని కాదు. దానికి

కారణము దేవుడు క్రీస్తులో నన్ను ఎన్నుకొనియున్నందున (2 తిమోతి 1:9-10), మీరు దాని చూడాలని నేను కోరుచున్నాను. నిన్ను నీవు ఎన్నుకొనుట కాదు, నీ ఎన్నిక కాదు, నీవు ఎంతో ప్రార్ధన చేసినావని కాదు, నీవు ఒక క్రొత్త పేజీని త్రిప్పినావనికాదు. నీవు దానితో చేయునది ఏమియులేదు. దేవా... ఓ, మై, సత్యము ఏమైయున్నదని నీవు చూచుటకు వచ్చినపుడు నీవంటావు, "నేను ప్రభువు వైపు తిరుగలేదని మీ భావమా? కాదండి. ప్రభువు వైపు తిరుగుటకు నీకు ఏదారియులేదు. నీ స్వభావమంతయూ, నీ పూర్తి వ్యక్తిత్వము దేవునికి వ్యతిరేఖముగా యున్నది (రోమా 3:21-24). దేవుడు నిన్ను పిలిచియున్నాడు (అ,కా 2:39). అది ఎల్లప్పుడూ ఆరీతిగానే యుండియున్నది.

ఏదెను తోటలో మానవుడు పాపముచేసినపుడు, మొదటిగా, ఒక పాపి యొక్క స్వభావమును చూడండి., దాగుకొన్నాడు. కాని ఆదాము దేవునిని పిలిచియుండవలసినది., కాని ఆదాము దాగియున్నాడు, మరియు దేవుడు ఆదామును పిలిచిచున్నాడు. (ఆది 3:8- 10). మీరు దానిని చూశారా? అది ఒక పాపి యొక్క స్వభావము, దాగుకోవటం, పారిపోవటం, దేనివెనకో దాగుకోవటం. కాని దేవుడు పిలుస్తున్నాడు....ఓ, మై, కృప, ఆశ్చర్యకరమైనకృప, దేవుడు పిలుచుచున్నాడు.

ఇప్పుడు గమనించండి, నీవంటావు, "ఓ, అది ఆదాము మరియు హవ్వ. అది ఎల్లప్పుడు బైబిలుగుండా అదే రీతిగా యున్నది. యేసు అన్నాడు, "నాతండ్రి ఆకర్షించితేనే కాని ఎవడును నా యొద్దకు రాడు (యోహాను 6:44). అది నిజమేనా? ఇప్పుడు, అది వాక్యమైయున్నది. మరియు ఆ రీతిగానే అది మనకు కావలసి యున్నది (వాక్యము) అప్పుడు. నీవు ఎక్కడ నిలబడి యున్నావో తెలుసుకొంటావు.

ఆరాత్రి ఇక్కడ యున్న వారిలో ఎంతమంది క్రైస్తవులున్నారు. తాము క్రైస్తవులమైయున్నామని ఎరిగినవారు, నీవు క్రైస్తవుడవైయున్నావని నీలో ఏదో చెప్పుచున్నది? మంచిది. మీరు చూడండి? ఎందుకని? ఈప్రపంచములోనే నీవు అది సంతోషకరమైన వ్యక్తివి. నీవు దానిని తప్పక నమ్మాలి. మై, అది చాలా సులువైనది, దాని నిమిత్తము దేవుని వాక్యమును తీసుకొనుము.

ఇప్పుడు, నీవు ఒక క్రైస్తవుడవు కాకమునుపు, దేవుడు నిన్ను పిలిచియున్నాడు, నీవు దేవుని పిలువలేదు, దేవుడు నిన్ను పిలిచాడు. దేవుడు అబ్రహామును పిలిచాడు,

ఆయన మనందరకు తం(డ్రియై యున్నాడు (విశ్వాసమునకు), ఇప్పుడు గమనించండి. ఆయన అన్నాడు. “అ(బహామా! “.

**=వటవతీవఅఎవం:**

1. వినుట – గుర్తించుట, వాక్యంపై పని చేయుట (60 0221)
2. పేరా అ(బహాం అతని తరువాత సంతతి (61–0423) పేరా 65–67
3. ఎఫెసీ జాషువాకు సమానం
4. దత్తత భాగం 1. పేరా 106
5. వేగుప్తులో ఇ(శాయేలు. పేరా 42–49
6. దేవుని కొరకు సేవ చేయుటకు (ప్రయత్నించుట (65, 11278) పేరా 132,133
7. (ప్రశ్న – జవాబులు (64–0823E). సి.ఒ.డి. బుక్. పేజి 1005. పేరా 53 7.
8. దేవుని చేత ఏర్పరచబడిన ఆరాధన స్థలము. పేరా 205
9. ఆయన వాక్యమును ఋజువు చేయుట. పేరా 213
10. నాయకత్వము (65,1207) పేరా 163,167
11. 7వ ముద్ర. బుక్ పేజి. 546
12. పరిశుద్ధాత్మ ఎందుకొరకియ్యబడెను. పేరా 24,56
13. జరుగనై ఉన్న సంగతులు. పేరా 78